


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY


సంపుటి: 12 | సంచిక : 21 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వేలా: రూ.01 | శనివారం 22 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్




# ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు

2 లో

● రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం ● హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదుం
● తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం ● కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి ● రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



## లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

వారి ఆప్యాయతకు ముగ్దుడైన చిరంజీవి

తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి



హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.


## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్

ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ

న్యూఢిల్లీ,మార్చి21(సమయజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం.

మిగతా 2 లో



## రోడ్లపై హరీష్ రావు గొప్పలు

బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు

వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్

దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు

గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి



హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్డులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్దమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

మిగతా 2 లో

ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్



హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతు రుణమాఫీలోనూ మోసాలు

● అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
● ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
● అందరికీ అందని రైతు భరోసా సాయం
● శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు.



మిగతా 2 లో

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి

న్యూఢిల్లీ,మార్చి21(సమయజ్యోతి): మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.



## 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్..

### ఎత్తుకొని బయటకు తరలించిన మార్షల్స్



మిగతా 2 లో

బెంగళూరు:సమయజ్యోతి కర్ణాటక అసెంబ్లీలో రచ్చ జరిగింది. ఈ నేపథ్యంలో సభకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. వారు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపించారు. శుక్రవారం కర్ణాటక అసెంబ్లీని రెండు అంశాలు కుదిపేశాయి. కాంట్రాక్టు పనుల్లో ముస్లింలతో పాటు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో సభలో గందరగోళం చెలరేగింది.కాగా, తనపై హనీ ట్రాప్ జరిగిందని సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న అసెంబ్లీలో ఆరోపించారు. కేంద్ర ప్రముఖులతో సహా 48 మంది వరకు రాజకీయ నేతలు హనీ ట్రాప్ బాధితులుగా ఉన్నారని అన్నారు. అయితే బ్లాక్‌మెయిల్, బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిగా ఆరోపించారు.

## ట్రంప్ మరో సంచలనం..

విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకం



మిగతా 2 లో

## మరోసారి పిచ్చి జోష్యం చెప్పిన వేణు స్వామి



మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

# ట్రంప్ మరో సంచలనం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో విద్యాశాఖ ను మూసివేశారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు.అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని ట్రంప్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే ఆ శాఖలో భారీగా ఉద్యోగులను తొలగించారు. ఇప్పుడు విద్యాశాఖనే మూసివేస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. గురువారం వైట్‌హౌస్ (%ఔష్ట్రఉవ ఎశీబంవ%)లో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకాలు చేశారు. దీన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటించారు. ఈ శాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు విద్యాశాఖ అధికారులను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, విద్యార్థుల ఫీజుల రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై డెమోక్రాట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జై భీమ్ జై బాపు జై సంవిధానం విజయవంతం చేయాలి

## టిపిసిసి అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవత్సరకాలం పాటు నిర్వహించనున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మూర్ నియోజకవర్గలో 25, 26 తేదీల్లో ప్రారంభిస్తామని, పార్టీ అగ్ర నాయకత్వం పాల్గొంటుందని అన్నారు.సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో మొదటి ప్రాధాన్యత కల్పించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగాం ప్రమోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి షైక్ పాషా, బీసీ జిల్లా కార్యదర్శి పడమిటి ప్రవీణ్, మైనారిటీ సెల్ మాజీ ప్రెసిడెంట్ బబ్లు, ఆర్మూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి రాకేష్, సెక్రెటరీలు రటం అరుణ్, రాజకుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# బాధిత రోగిని పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఆర్మూర్ లోని ఆశ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కమ్మర్ పల్లి మండలం హాస కోత్తురు గ్రామానికి చెందిన అబ్దుల్ రఫీ కూతురును నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కమ్మర్ పల్లి మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగా ప్రసాద్, జిల్లా నాయకులు శ్రీను, మెండోరా మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవుడు కుమార్

సమయజ్యోతి,హైదరాబాద్

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా మెట్టుగూడ డివిజన్ బీజేపీ శ్రేణులు శామీర్ పేట్ లోని వారి నివాసం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా నాయకులు దేవుడు కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు వేణు తోపాటు పలువురు ఎంపీ ఈటెలకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# మరోసారి పిచ్చి జోష్యం చెప్పిన వేణు స్వామి

సెలబ్రిటీ జ్యోతిష్కుడిగా పేరు తెచ్చుకున్న వేణు స్వామి ఎప్పుడు వివాదాస్పద కామెంట్స్ చేసి వార్తలలో నిలుస్తుంటాడు. నాగ చైతన్య, సమంత వీడిపోతారని జాతకం చెప్పగా అలానే వారు విడిపోయారు. ఇక అప్పటి నుండి మరింత రెచ్చిపోతూ కామెంట్స్ చేసేవాడు. ఇక నాగ చైతన్య, శోభిత గురించి వేణు స్వామి దారుణంగా కామెంట్స్ చేయడంతో అతడిపై ఫిలిం జర్నలిస్టులు కంప్లైంట్ చేయడంతో కాస్త వెనక్కి తగ్గాడు. ఎప్పుడు ఎవరి జాతకాలు చెప్పనంటూ ఓ వీడియో కూడా విడుదల చేశాడు. కాని ఇప్పుడు వేణు స్వామి ఇండస్ట్రీకి చెందిన ముగ్గురు సెలబ్రిటీలు ఆత్మహత్య చేసుకుంటారని చెప్పిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఓ జర్నలిస్టుతో ఆయన మాట్లాడిన ఆడియో అంటూ ఓ న్యూస్ ఛానల్ దీన్ని ప్రసారం చేసింది.ఇందులో వేణు స్వామి మాట్లాడుతూ..నేను ఇండస్ట్రీలో ముగ్గురు చనిపోతారని చెప్పాను కదా,ఒకరు అయితే సూసైడ్ చేసుకుంటాడు. ఒక హీరోయిన్, ఒక హీరో చనిపోతారు అని అన్నారు. శాస్త్రం ప్రకారం సమంత రూత్ ప్రభు, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయమంటూ వేణు స్వామి చెప్పడంతో ఫ్యాన్స్ గుండె బద్ధలైంది. ఇంక లెక్క ప్రకారమైతే విజయ్ దేవరకొండ సూసైడ్ చేసుకుంటారంటూ ఆడియోలో మాట్లాడారు వేణు స్వామి. ఒక హీరోకి సీరియస్ ఇంజ్యూరి ఉంటుందని చెప్పడంతో, నిజంగా అంత ప్రాబ్లెమ్ ఉందా అని జర్నలిస్ట్ అడిగారు. దానికి వేణు స్వామి మాట్లాడుతూ.. అతడికి మొత్తం సమస్యలే.ఇక్కడి నుండి అక్కడి దాకా అన్నీ సమస్యలే అని వేణు స్వామి అన్నాడు. ఆయన ఎవ్వరికీ చెప్పడం లేదని, అందుకే రాజాసాబ్ చిత్రాన్ని కూడా పోస్ట్ పోన్ చేసుకుంటూ వెళ్తున్నారని అభిప్రాయపడ్డారు. అయితే ప్రభాస్‌కా అంటే ఇవన్నీ ముందు జరగబోతున్నాయని, అన్నీ అయిన తర్వాత మాట్లాడుకుందామంటూ షాకింగ్ కామెంట్స్ చేశాడు. టీవీ ఛానెల్‌లో లీకైన ఈ వీడియోపై ప్రముఖ జర్నలిస్ట్ ప్రభు స్పందిస్తూ.. ఇలాంటి విషయాలు వాళ్ళ కుటుంబ సభ్యులు వింటే పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలకు హీరోలు అంతగా స్పందించరు, కానీ వాళ్ళ కుటుంబ సభ్యులు, ఫ్యాన్స్ వింటే మాత్రం చాలా బాధపడతారు అని ప్రభు అన్నారు. అయితే ఇంత నీచమైన కామెంట్స్‌చేస్తున్న వేణుస్వామిపై గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్..

ఆధారాలు సూచించే సీడీలను చూపుతూ వెల్‌లోకి దూసుకెళ్లారు. వీటిపై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఈ గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అయితే నాలుగు శాతం రిజర్వేషన్లు క ల్పించే బిల్లును ఆమోదించినట్లుగా బీజేపీ ఎమ్మెల్యేలు పొరపాటుపడ్డారు. వెల్ వద్ద నిరసన చేస్తున్న వారు ఆ బిల్లు ప్రతులను చించివేశారు. స్పీకర్ యూటీ ఖాదర్ కుర్చీపైకి కాగితాలు విసిరేయడంతో సభలో గందరగోళం తలెత్తింది.కాగా, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ ఆమోదించింది. అయితే సస్పెండైన 18 మంది బీజేపీ సభ్యులు సభ నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ సహాయంతో వారిని బలవతంగా ఎత్తుకొని బయటకు తరలించారు.ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

మొదటి పేజీ తరువాయి

# రైతు రుణమాఫీలోనూ మోసాలు

శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్‌ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

మొదటి పేజీ తరువాయి

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

మొదటి పేజీ తరువాయి

# లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం. అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు- ఇచ్చిన కొనలేనిది.ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. ఎమ్మెల్యేగా పవన్ గెలిచి నా ఇంటికొచ్చిన వీడియో మోదీ చూశారట. తమ్ముడిని ఆహ్వానించి, ఆశీర్వదించిన తీరు ఆయన హృదయాన్ని తాకిందని, అది చూసి కన్నీళ్లు కూడా వచ్చాయని మోదీ చెప్పారని చిరంజీవి స్పష్టం చేశారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో మీరు చూపించారని ఆయన మెచ్చుకున్నారు అంటూ మెగాస్టార్ తెలిపారు. ఈ విషయాన్ని గతంలో సోషల్ మీడియాలో పంచుకున్న చిరంజీవి ఇప్పుడు యూకే ఫ్యాన్స్ ముందు చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

# రాజీపడే ప్రసక్తి లేదు

న్యూఢిల్లీ,మార్చి21(సమయజ్యోతి):

రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

# నల్లమల్ల అడవిలో వన్య ప్రాణుల లెక్కలు ఇలా

**సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట...**

ప్రపంచ అటవీశాఖ దినోత్సవ సందర్భంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో గత ఏడాది అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం గా చిరుతపులు 176 పులులు 33 ఎలుగుబంటు 250 ఇతర అటవీ జంతువులు మరో 10,000 వరకు ఉంటాయని ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు. వేసవి కాలంలో వన్యప్రాణులకు తాగునీరు సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అటవీశాఖ అధికారులు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.



# నిర్ణీత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం ఆయనరాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్ ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య, వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# ప్రమాదకరంగా మారిన తెలంగ్రావ్ గూడ బ్రిడ్జి

**సమయజ్యోతి గుడిహత్నూర్:**

మండలంలోని తోషం గ్రామం నుండి తెలంగ్ రావ్ గూడా వెళ్లే రోడ్డు బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి పై పెద్ద రంధ్రం పడి బ్రిడ్జి క్రింది నుండి సిమెంట్ దిబ్బలు పడుతున్నాయి.ఈ బ్రిడ్జి రోడ్డు పై నుండి తెలంగ్ రావ్ గూడా గ్రామస్తులు నిత్యావసర సరుకుల కోసం నిత్యం తోషం, గుడిహత్నూర్ కు ఆటో లలో,మోటార్ సైకిల్ పై వస్తుంటారు. ఇలా రోడ్డు మీద రంధ్రం పడడంతో భయాందోళనలకు గురి అవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జికి మరమ్మత్తులు చేయాలని చేయాలని ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు రాయిసిడాం జంగు కోరారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టరేట్ లో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా స్వామ్యం నిలబడుతుందని అన్నారు.ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని



అన్నారు. ?ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆదారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టి ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్,**

**నిర్మల్ బ్యూరో, మార్చి 21.**

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు



అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదం.. ఆర్థిక సాయం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ దివంగత కూతురు సమన్వి జయంతిని పురస్కరించుకొనినానమ్మ పద్మ, బాల్కొండ మండలం కేంద్రంలోని మహతి ఆశ్రమ చిన్నారులకు అన్న ప్రసాదం, గోశాలకు ఆర్థిక సహాయం అందజేశారు.




# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

పర్యావరణ పరిరక్షణ కోసం అడవులు ఎంతగానో తోడ్పడతాయని ఎస్ఆర్ఎ గులాబ్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు పట్టణ వీధుల్లో ర్యాలీ చేపట్టారు.అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,అడవుల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు గాని,ఎవరైనా చెట్లు నరికిన,నరుకుతున్నా వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.




సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# దక్షిణాధిపత్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని ద్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# ప్రపంచ జల దినోత్సవం. (మార్చి 22)




మానవజాతి మనుగడకు స్వచ్ఛమైన త్రాగునీటి ప్రాముఖ్యాన్ని తెలిపి, త్రాగు నీటి వసతుల్ని సమర్థవంతంగా నిర్వ హించి, నీటి వనరులు దుర్విని యోగం కాకుండా మనుషులు ఎలా మసులుకోవాలో ప్రచారం చేయడం జల దినోత్సవ ఉద్దేశ్యం. ఐక్యరాజ్య సమితి తన శాఖల ద్వారా వివిధ ప్రభుత్వాలు, స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారాలతో 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22 తేదీన ప్రపంచ జల దినోత్సవం నిర్వహిస్తోంది. 1992 లో రియోడి జనే రియోలో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన పర్యావరణం అభివృద్ధి సమావేశంలో ఈ ఆలోచన రేకెత్తింది. దీనికి అనుగుణంగా 1992 డిసెంబర్ 22 న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఏటా మార్చి 22 న ప్రపంచ జల దినోత్సవం నిర్వహించాలని తీర్మానం చేసింది. ప్రపంచ దేశాలు వాటి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమావేశాలు, ప్రదర్శనలు, చర్చా వేదికలు, గోష్టులు నిర్వహించి నీటి వనరులు సంరక్షణ, వాటి నిర్వహణ, అభివృద్ధి పై ప్రజల్లో అవగాహన కలిగించే ప్రయత్నాలు చేస్తాయి. 2003 నుంచి ఐక్యరాజ్య సమితి ప్రపంచ జల అభివృద్ధి నివేదికను ప్రతి మూడెళ్ళకొకసారి ప్రకటిస్తోంది. ప్రపంచంలో స్వచ్ఛమైన త్రాగునీటి వనరులు శాశ్వతం కాదు. వాతావరణ పరిస్థితులు, ఆ ప్రాంత ప్రజల నీటి వాడకపు అలవాట్లు, నీటి లభ్యతను ప్రభావితం చేస్తాయి. నేటి కాలంలో అభివృద్ధి నమూనా విశ్రఖంలంగా సాగుతుంటే నీటి కొరత ప్రపంచాన్ని పీడించబోతోంది. అభివృద్ధి పేరున నదీ జలాలపై ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల థర్మల్, అటామిక్ పవర్ ప్రాజెక్ట్ లు విద్యుత్ ఉత్పత్తి కోసం నీటి వనరుల్ని వృథా చేస్తున్నాయి. వీటిని ప్రజలకు అందించేందుకు విద్యుచ్ఛక్తి అవసరం అవుతుంది. ఉత్పత్తికి నీరు అవసరం అవుతుంది. ఇవి రెండూ ఒక దానిపై మరొకటి విడదీయలేనంతగా ఆధారపడి ఉన్నాయి. అల ఉత్పత్తి అయిన సుమారు 8 శాతం విద్యుత్ నీటి సరఫరాకు ఖర్చవుతుంది. ప్రపంచంలో మురికివాడల్లో, మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న కోట్లాది ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటి అందుబాటులో లేకపోవడం ఎంతో విచారించదగ్గ విషయం. ఎందుకంటే ప్రపంచంలో 50 శాతం వ్యాధులు పరిశుభ్రమైన త్రాగునీటి లేకపోవడం వల్లనే సంక్రమిస్తాయి. పేదల రోగాల బారిన పడినప్పుడు వైద్యానికి డబ్బులేక కృంగికృశించి మరణిస్తున్నారు. అందువలన వారి వైద్య సౌకర్యాలకు ప్రభుత్వాలు నడుంబిగించినప్పుడు వారికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు కూడా పథకాలు రచించి అమలు చేయాలి. ఆ రెండూ ఒకదానికి మరొకటి కారణం. కేవలం వైద్యానికి ఖర్చు చేస్తే రోగం ఒకటైతే మందు వేరొకటి లా ఉంటుంది. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మనం రోజువారీ వాడకంలో త్రాగునీటి నీ దుర్వినియోగం అరికడదాం! జీవాధారమైన నీటిని రక్షించు కుందాం...


**డా. జె.వి.ప్రమోద్ కుమార్**

**పైడిమెట్ట, 9490833108.**

# అక్రమ రవాణాకు చెక్.. ప్రభుత్వానికి ఆదాయం

## సాండ్ బజార్ల ప్రారంభం: ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



అబ్దుల్లా పూర్మెట్, బౌరంపేట్, వట్టినాగుల పల్లిలో సాండ్ బజార్లు ప్రారంభిం చామని, మరో మూడు సాండ్ బజార్లను ప్రారంభించ బోతున్నామని ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాణ్యమైన ఇసుక దొరకాలి, అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో సాండ్ బజార్లను ప్రారంభించామని, గత ప్రభుత్వము వీటిని ఎందుకు మూసేసిందో తెలియదని అన్నారు. గతంలో టీజీఎండీసీ చైర్మన్ గా పని చేసిన క్రిషాంక్ రేట్లు పెరిగాయని మాట్లాడుతుండు. గతంలో రూ.1200, రూ.1600 ఉండేవని మాట్లాడుతుండు.

ఇక్కడి నుంచి ములుగు 300 కిలోమీటర్లు. కిలోమీటరుకు టన్నుకు రూ.3.75 ఇస్తామన్నా వెహికిల్స్ ముందుకు రావడం లేదు. టీజీడీఎంసీకి రూ.400 కడితే, రవాణాకు రూ.1200-1300 అవుతుంది. అంటే టన్ను ఇసుకకు రూ.1700 అవుతుంటే రూ.1200, రూ.1600కు ఎట్లా వస్తుందో గత చైర్మన్ సమాధానం చెప్పాలి. గత ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబం దగ్గరే మైనింగ్ శాఖ ఉంది. మొదట్లో హరీశ్ రావు తర్వాత కేటీఆర్ చివరగా కేసీఆర్ దగ్గర మైనింగ్ శాఖ ఉంది. ఇసుక అక్రమ తవ్వకాల మొత్తం దోచుకునేందుకు మైనింగ్ శాఖను వారి కుటుంబం వద్ద అట్టిపెట్టుకున్నారు. అక్రమ ఇసుక తవ్వాకాల ద్వారా రూ. 7 వేల కోట్లు దోచుకున్నారు. గత ప్రభుత్వంలో ఒక్కో రోజు ఒక్కో రేటు ఉండేది. ఒక రోజు రూ.1200, మరో రోజు రూ.1600, వర్షకాలంలో రూ.2500 ఉండేది. అందినకాడికి దోచుకున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సమీక్షించి నిర్వహించి అక్రమ ఇసుక తవ్వాకాలను నిరోధించాలి, అందుకు కఠిన చర్యలు తీసుకోవాలి, అదే సమయంలో ప్రభుత్వ ఆదాయం పెరిగాలి అని ఆదేశించడం జరిగింది. ఫలితంగా రోజుకు రూ.1.2 కోట్లు లేదా రూ.1.3 కోట్లు వచ్చే ఆదాయం ఇప్పుడు ఒక్కసారి రోజుకు రూ.3.50 కోట్లకు కూడా పెరిగింది. గత ప్రభుత్వంలో 2018-19 రూ.886 కోట్లు, 2019-20 రూ.792..ఆ ప్రభుత్వ చివరి 7 నెలల కాలంలో రూ.414 కోట్ల ఆదాయం వచ్చింది. గత ప్రభుత్వం ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్, జీఎస్డీపీ విపరీతంగా పెరిగింది. 2018 జీఎస్డీపీ రూ.8లక్షల 58 వేల కోట్లు, 2024లో రూ.15 లక్షల కోట్ల పైచిలుకు. 2018-19 జీఎస్డీపీలో రియల్ ఎస్టేట్ వాటా ఒక లక్ష 68 వేల కోట్లు. 2023-24లో రూ.3 లక్షల 37 వేల కోట్లు. 2018-19 పోల్చితే 2023-24 నాటికి జీఎస్డీపీ రియల్ ఎస్టేట్ వాటా రెండింతలైంది. కరోనా తర్వాత కూడా హైదరాబాద్ నిర్మాణ రంగం గణనీయంగా వృద్ధి చెందింది. రియల్ ఎస్టేట్ లోని నిర్మాణ రంగ కార్యకలాపాల్లో ఇసుక పాత్ర కీలకంగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ ఇంత ఊపులో ఉన్నప్పుడు ఇసుక, స్టీల్ వినియోగం గణనీయంగా పెరగాలి. తద్వారా ఇసుక మీద వచ్చిన ఆదాయం 2018-19 రూ.886 కోట్లు రెండింతలు కావాలి. అలా జరగలేదు. తగ్గింది. అదే సమయంలో ఐదేళ్ల నుంచి ఇసుక కాంట్రాక్టర్లకు రూ.1000 కోట్ల బకాయిలు చెల్లించలేదు. అయిన కాంట్రాక్టర్లు ఒక్క మాట అనకుండా ఇసుక తవ్వకం కార్యకలాపాల్లోనే కొనసాగారు. దీన్ని బట్టి ఎటువంటి ప్రయోజనం లేకుండా కాంట్రాక్టర్లు ఎందుకు పని చేస్తారో ఆలోచించండి. ఐదేళ్లు ఒక్క పైసా ఇవ్వకుండా కాంట్రాక్టర్లతో పని చేయింటారంటేనే కేసీఆర్ కుటుంబం ఎటువంటిందో అర్థం చేసుకోవచ్చు. జీరో బిల్లింగ్, డబుల్ లోడ్ వంటి విధానాలతో అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడిన కేసీఆర్ కుటుంబం పెద్ద ఎత్తును దోపీడీకి పాల్పడింది. అది సరిపోదన్నట్లు ఇప్పుడు ఉల్టా చోర్ కోత్వాల్ కే డాటా మాదిరిగా మా మీద ఆరోపణలు చేస్తున్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రూ.69 వేల కోట్ల అప్పు ఉంటే..వారి పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేశారు. మా ప్రభుత్వం వచ్చాక గతేడాది డిసెంబర్ నాటికి రూ.69 వేల కోట్లను తిరిగి చెల్లించింది అన్నిటిని పరిగణనలోకి తీసుకుంటే రూ.85 వేల కోట్ల వరకు చెల్లించింది. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పడిపోయింది. దీంతో అధిక వడ్డీకి అప్పు చేయాల్సి వస్తుంది. అయినా ముఖ్యమంత్రి కాళేశ్వరం కోసం చేసిన అప్పు మీద వడ్డీని 11 శాతం నుంచి 5 శాతానికి రీస్ట్రక్చర్ చేయించారు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు నోరు తెరిస్తే చాలు అబద్ధాలు చెప్పుకుంటూ బతుకుతున్నారు బీఆర్ఎస్ నాయకులు. మిస్ వరల్డ్ పోటీల మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తే ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు పొందుతుంది. ఇందుకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు రూ.27 కోట్లు. కానీ రూ.250 కోట్లు అంటూ తప్పుడు మాటలు మాట్లుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేసే రూ.27 కోట్లను కూడా స్పాన్సర్ల ద్వారా సమకూర్చుకుంటుంది. గత ప్రభుత్వం ఇసుక రీచ్ ల వద్ద కనీస నిఘావ్యవస్థను కూడా ఏర్పాటు చేయలేదు. సీసీటీవీ వే బ్రిడ్జ్, బూమ్ బారియర్ వంటి ఏర్పాట్లు లేవు. అందినకాడికి దోచుకున్నారు. మొత్తం విధ్వంసం సృష్టించారు. గత ప్రభుత్వంలో 52 రీచ్ ల నుంచి ఆదాయం వస్తే మేము మాత్రం కేవలం 26 రీచ్ లతోనే వారితో సమానమైన ఆదాయాన్ని సాధించగలిగాం. మా ప్రభుత్వంలో అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా నిరోధించడం జరిగింది. హైదరాబాద్ లో ఇప్పటికే మూడు సాండ్ బజార్లను ప్రారంభించాం. ఓఆర్ఆర్ చుట్టూ 30కిలోమీటర్లకు ఒకటి చొప్పున మరో మూడు సాండ్ బజార్లను ఏర్పాటు చేస్తాం. ఇక్కడ 24%ఇ%7, కోర్ ఇసుక రూ. 1600, ఫైన్ ఇసుక రూ. 1800లకు సంవత్సరంలో 365 రోజులు అందుబాటులో ఉంటుంది. గతంలో ఇసుక బుకింగ్ కోసం టైమింగ్స్ ఉండేవి. ఇప్పుడు అవేమీ లేవు 24%ఇ%7 ఇసుకను బుక్ చేసుకోవచ్చు. అన్నిఇసుక రీచ్‌ల వద్ద నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. మార్చి 17న సాండ్ బజార్ ను ప్రారంభించడ జరిగింది. సాండ్ బజార్ ప్రారంభానికి ముందు రూ.2200 ఉన్న రేటు ఈ రోజు రూ.1750కి తగ్గింది. సాండ్ బజార్ ప్రారంభంతోనే ధర రూ.400 తగ్గింది. 2025-26లో ఇసుక ఆదాయాన్ని రూ.1000-1200 కోట్లకు పెంచుకోవాలి అని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. హైదరాబాద్ తోపాటు మిగతా జిల్లాల్లో క్రమంగా మరిన్ని ఇసుక కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది. డిమాండ్ ఉన్న చోట సాండ్ బజార్లను ప్రారంభిస్తాం. ఆదిభట్లలో నాలుగో కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. ఉప్పల్, పటాన్ చెరు, ఘట్కేసర్ ప్రాంతాలలో కూడా సాండ్ బజార్లను ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. ఇందిరమ్మ ఇళ్లకు, వీకర్ సెక్షన్ కు కూడా ఇసుకును ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం లబ్దిదారులు పంచాయితీ సెక్రటరీ ద్వారా ఎంఓఆర్ ను సంప్రదిస్తే ఇసుక లబ్దిదారులకు అందిచడం జరుగుతుంది.

# రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఏఐసీసీ పిలుపు, పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్, నుడ చైర్మన్ కేశ వేణులతో కలిసి పాల్గొని మాట్లాడారు. జై బాపు జై భీం జై సంవిధన్ అనే కార్యక్రమం అందరి భవిషత్ కొరకు చేపట్టడం జరిగిందని, దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి నాయకుల తీరును ఖండిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుందని, ఈ నెల 19వ తేదీన రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, 28వ తేదీ వరకు మండల స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిర్వహిస్తామన్నారు.



కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలకు అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం చేస్తుందని, రాజ్యాంగ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరి పై ఉందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఎండగాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరే వేసే విధంగా పాదయాత్రలు కొనసాగాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయడం ద్వారా దేశంలో బిజెపి చేస్తున్న కుట్రలు ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజలకు వద్దకు వెళ్లడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి మండలంలో ఈ నెల 28న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించి నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలో ఈ కార్యక్రమము పూర్తిచేసే విధంగా కంకణ బద్ధులమై పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి, ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి, ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్,మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ ఎస్ యు ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అవెజ్ ఖాన్, ఈసా, సుమన్, సాకినాల శివ కుమార్, పి గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష: ఏఎస్పి కాజల్.

**సమయజ్యోతి గుడిహత్నూర్:**

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా తప్పదని ఏఎస్పి కాజల్ హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం ఆమె మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను మరింత విస్తృతం చేయనున్నట్లు ఆమె అన్నారు. మితిమీరిన వేగం, పరిమితికి మించిన ప్రయాణం, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని వాహన చోదకులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. రోడ్లపై వ్యతిరేక దిశలో గాని, జాతీయ రహదారిపై,దాబాలు, హోటల్స్ వద్ద రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నిలుపరాదన్నారు. నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్**

పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవగా, తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు



అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కాగా, జిల్లాలో 22,774 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని, 59 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత ఉన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, ఈరోజు నియామక పత్రాలను అందజేసినందుకు ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 21.**

మార్చి 21 నుంచి ప్రారంభం అయిన పదవ తరగతి బోర్డు పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్, సోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావ్, అధికారులు పరమేశ్వర్, తహసీల్దార్ లు మల్లేష్, రాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## మహిళా శక్తి క్యాంటీన్లను పరిశీలించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిర్మల్**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతూ, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు, అధికారులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించాలన్నారు. భోజనం తయారు చేసే ప్రదేశాన్ని ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సూచించారు.అంతకుముందు పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని మహిళా శక్తి క్యాంటీన్ల సందర్శించి, చికిత్స కోసం వచ్చే రోగులకు, రోగుల సహాయకులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో మెప్మా పిడి సుభాష్, మహిళా శక్తి క్యాంటిన్ల నిర్వాహకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్ పి నీ కలసిన సామాజిక కార్య కర్త జక్కుల వెంకటేశ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 21 బజార్ హత్నూర్ బోథ్**

ప్రపంచ అటవీ దినోత్సవం ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లాఎస్ పి అఖిల్ మహాజన్ ని కలిసి బర్డ్ ఫీడర్ ని బహూకరించడం జరిగినది. రోజు రోజుకు భూతపం పెరగడం, అడవులు, ప్రకృతి వనరులు అంతరించిపోవడం జరుగుతుంది అనేక పక్షి జాతులు కూడా అంతరిస్తున్నాయి అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవులదే అని... వేసవి లో పెరిగే ఉష్ణోగ్రత్త ల వల్ల, నీరు దొరకక అనేక పక్షులు చనిపోతున్నాయని పోలీస్ స్టేషన్ లలో పక్షుల కోసం, మూగ జీవాల కోసం నీటి తోట్టెలు,పక్షులకు బర్డ్ ఫీడర్ లు, పక్షి గూళ్ళు ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగినది.సామాజిక కార్యకర్త, పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్, వెంట ఆడెపు శ్రీనివాస్ ఉన్నారు




## సోనాల మండల క్రీడాకారుల స్ఫూర్తి అభినందనీయం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ మార్చి 21 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రంలో గత 15 రోజుల నుంచి నిర్వహిస్తున్న సోనాల ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గెలిచిన జట్లకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనాల మండల పరిధిలోని యువకులు క్రీడాకారులు కలిసి అత్యున్నత ప్రమాణాలతో ఈ లీగ్ నిర్వహించడం అభినందనీయమని, క్రీడా స్ఫూర్తితో స్నేహపూర్వక వాతావరణంలో క్రీడాకారులందరినీ ఐక్యం చేయడానికి ఈ లీగ్ ఉపయోగపడిందని తెలిపారు ఈ మండల క్రీడాకారుల యొక్క అవసరాన్ని గుర్తించి మండల కేంద్రం చుట్టూ లేదా మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఉంటే క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తామని, రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేయాలని తెలిపారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నిర్వహణ మరియు దాతలు గాజుల పోతన్న, ప్రతాప్ ,విజయ్,బోరె రవీందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్,పలు జట్ల క్రీడాకారులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు




## రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 21 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వద్దకు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సన్మానించారు ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్ ఇచ్చోడ మాజీ వైస్ ప్రెసిడెంట్ జలైజాకు బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ కాంత్ ప్రవీణ్, బూతి లక్ష్మణ్, గణేష్ ,కోటేశ్, చౌలె ప్రభాకర్,



# నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రగతిపై.. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా అధికారులతో సమీక్షా

**సమయజ్యోతి కామారెడ్డి బ్యూరో**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కేంద్రంలో నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రగతిపై ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు.

వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మునిసిపాలిటీల్లో, ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడం వల్ల గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి. విధుల్లో అలసత్వం వహిస్తే, చర్యలు గైకొంటాం అన్నారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ

అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు), 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి, మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుంది అన్నారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే, ఉన్నతాధి అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని




గ్రామాలతో కలిపి 11 ఎమ్మెల్డి నీరు అవసరం ఉండగా, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎం ఎల్ డి, బుర్ర మత్తడి నుండి 1 ఎం ఎల్ డి, పెద్ద చెరువు నుండి 2.5 ఎం ఎల్ డి నీరు వస్తున్నాయి.. రెండవ లైన్ పూర్తి అవుతుంది ,ఎలాంటి నీటి సమస్య ఉండవన్నారు.

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేశామని త్వరలో విడతలవారీగా పెండింగ్ బిల్లులు పూర్తి చేస్తామని అన్నారు. పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు స్ట్రీట్ లైట్లు మరియు సెంట్రల్ లైట్లు పూర్తిగా ఏర్పాటు చేయాలన్నారు. ఇంద్ర గాంధీ ఇండోర్ స్టేడియంలో ఫ్లాడ్ లైట్ ఏర్పాటు కు 8 కోట్లు కేటాయించామని ఆ పనులు కూడా పూర్తి చేయాలని, మున్సిపల్ లేబర్ లకు సకాలంలో జీతాలు చెల్లించాలని, సిరిసిల్ల రోడ్డు లోని గోల్డెన్ ఎన్ క్లేవ్ రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో గ్రౌండ్ ఏర్పాటు చేయాలని దానిపై పరిశీలన చేయాలన్నారు. పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్లు పూర్తి చేయాలని, అలాగే ఎస్ ఎస్ డి ఫండ్ ద్వారా 11 కోట్లు కేటాయించామని ఆ పనులు ల్యాప్స్ కాకుండా తొందరగా పూర్తయ్యేలా చూడాలని, టుఫిడ్కో నిధుల ద్వారా చేసే అభివృద్ధి పనుల పూర్తి చేయాలన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణానికి 33/11 కె వి సబ్ స్టేషన్ మంజూరు కాగా, స్థల సమస్య ఉందని,

వరంగల్ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డితో మాట్లాడి, మెట్రోపాలిటీ నగరాల్లో తక్కువ స్థలంలో ఏర్పాటు చేసే ఇండోర్ సబ్ స్టేషన్ కామారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరగా

వారూ స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల ,(కాలేశ్వరం) పనులు భూ సేకరణ మరియు ఇతరత్రా ఇబ్బందులను అడిగి తెలుసుకుని భారీ నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

## అట్రాసిటీ కేసులపై డిఎస్పి వెంకటేశ్వర్లు విచారణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

కులం పేరుతో దూషించారని పరస్పరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు చేసుకున్న అమరచింత మున్సిపల్ కమిషనర్, సిపిఎం నాయకుల ఫిర్యాదు పై శుక్రవారం వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.ఈ నెల 18 న మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన వాగ్వాదం లో మున్సిపల్ కమిషనర్ రవిబాబు సిపిఎం మాజీ వైస్ చైర్మన్ జి.ఎస్. గోపి పై ఎస్సీ, ఎస్టీ కేసు చేయాలని ఫిర్యాదు చేశారు. అదే రోజు సిపిఎం నాయకుడు ఎస్.రాజు తనను కమిషనర్ తోసి వేయడంతోపాటు మేనేజర్,వార్డు అధికారి కలిసి కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పరస్పర ఫిర్యాదు చేసుకున్నారు. ఈ సంఘటనపై డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ శివకుమార్, ఎస్సై సురేష్ లు ఇరువురి ఫిర్యాదులోని సాక్షులను వేరువేరుగా పోలీస్ స్టేషన్ కి పిలిచి విచారణ చేపట్టి వారి వాంగ్మూలం నమోదు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది.కార్యాలయంలోని సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను డిఎస్పి క్షుణ్ణంగా ఒక్కొక్కరిగా అడిగి సంఘటన పూర్వపరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పరస్పరం ఒకరిపై ఒకరు పెట్టుకున్న ఎస్సీ, ఎస్టీ కేసు పై క్షుణ్ణంగా విచారించామని ఆయన తెలిపారు.



## పల్లపు తులసిరామ్ కు నూతన బాధ్యతలు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ జేఏసీ చైర్మన్ మరియు నవతెలంగాణ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతి ఉమ్మడి నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాల ఇన్‌చార్జిగా మరియు రాష్ట్ర కార్యదర్శిగా పల్లపు తులసిరామ్ ను నియమించారు. ఈ సందర్భంగా అధికారిక నియామక పత్రాన్ని కొత్తపల్లి తిరుపతి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం తులసిరామ్ గతంలో అనేక కార్యక్రమాల్లో సక్రియంగా పాల్గొన్నట్లు గొప్ప సేవలు అందించారని ఆయన ప్రశంసించారు. “అతని నిరంతర కృషిని గమనించి ఈ అవకాశం కల్పించాం. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, విద్యార్థుల ప్రయోజనాలకు కృషి చేయాలని ఆశిస్తున్నాం” అని తెలిపారు.దఅదనంగా, పి. విశాల్ ను నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా మరియు పి. విశ్వనాథ్ ను నిర్మల్ జిల్లా నాయకుడిగా నియమించారు.ఈ నియామకాల ద్వారా విద్యార్థి సమస్యలపై మరింత ప్రభావవంతమైన పోరాటానికి నవతెలంగాణ విద్యార్థి సంఘం సిద్ధమవుతుందని నేతలు పేర్కొన్నారు.



# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలసి సమావేశం నిర్వహించారు.శు క్రవారం రోజు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ ,ట్రైన్ కలెక్టర్ ,జిల్లా అదనపు కలెక్టర్,ఏడి మైన్స్,డిడి గ్రౌండ్ వాటర్ ఇరిగేషన్ పెన్ గంగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.సంబంధిత మండలాల తహసిల్దార్లు జైనథ్,బీంపూర్,బేల,సాత్నాల,బోరజ్,అధికారులను స్థానిక అవసరాలకు గాను తహసిల్దారులు సంబంధిత మండలంలో ఇసుక బీచ్ లను గుర్తించి నివేదిక ఇవ్వవలసిందిగా తెలిపారు.తహ సిల్దార్లు బీచ్ లను గుర్తించి ఇస్తే గ్రౌండ్ వాటర్,ఏడి మైన్స్,ఇరిగేషన్ రెవెన్యూ,అధికారులు అందరూ కలిసి ఎంత ఇసుక ఉన్నది స్థానిక అవసరాలకు ఎంత వాడుకోవచ్చు ఆ వివరాలను నివేదిక రూపంలో త్వరగా పంపాలని ఆదేశించారు.



# నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

## డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ

## సమావేశానికి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల

చెన్నై,మార్చి21(సమయజ్యోతి):

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖిలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిథ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.



# హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

## సిబిఐ విచారణకు బిజెపి పట్టు-విచారణలో దోషులను వదలోమన్న సిఎం



బెంగళూరు,మార్చి21(సమయజ్యోతి):

కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష భాజపా నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని.. చట్టప్రకారం దోషులకు తప్పక శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. ఉన్నతస్థాయి కమిటీ-తో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ అసెంబ్లీలో భాజపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. దీంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీ-వల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటు-న్నారని పేర్కొన్నారు.

# ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డు దారులకు సన్నబియ్యం



హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సూడాన్‌లో రాజకీయ అనిశ్చితి

## అధ్యక్షభవనాన్ని స్వాధీనం చేసుకున్న సైన్యం

న్యూఢిల్లీ,మార్చి21(సమయజ్యోతి):

దాదాపు రెండేళ్ల తర్వాత సూడాన్ సైన్యం ఖార్టూమ్‌లోని అధ్యక్ష భవనాన్ని ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఆర్‌ఎస్‌ఎఫ్ వర్గాలు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. దాదాపు రెండేళ్ల క్రితం రాజధాని ఖార్టూమ్‌లో భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది. దీంతో ఆ నగరంలోని చాలా ప్రాంతాలను ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. తాజాగా ఈ ప్రదేశంపై పట్టు- సాధించడం సైన్యానికి అతిపెద్ద విజయమనే చెప్పొచ్చు. ఇటీ-వల ఆర్మీ మధ్య సూడాన్‌లోని ప్రాంతాల్లో వరుసగా విజయాలు సాధిస్తోంది. గురువారం రిపబ్లికన్ ప్యాలెస్ వద్ద డ్రోన్లు, యుద్ధ విమానాలు దాడులు చేశాయి. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన.. రెండు బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈవిషయమై సైన్యాధినేత అబ్దుల్ ఫతాఅల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు.. తీవ్రస్థాయికి చేరడంతో అంతర్యుద్ధం మొదలైంది. ఆ తర్వాత అధ్యక్ష భవనం, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి వాటిని ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. ఇక ఈ యుద్ధాన్ని ఆపేందుకు యత్నించిన ఐరాస సంస్థలను కూడా దేశం వీడేలా చేశారు.

# ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చబోల్లారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం అయ్యారు. తమ కుమార్తెలు రెండు రోజుల నుంచి కనబడడం లేదని బాలికల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాలికల పేరెంట్స్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టా గ్రామ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు బాలికలిద్దరితో కలసి ఓయో రూమ్‌లో గడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరు ఈసీఐఎల్, మరొకరు దమ్మాయి గూడకు చెందిన వారిగా సమాచారం. కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక తనకు పరిచయమున్న 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కొద్ది రోజులకు పోలీసులు వెతికి పట్టుకున్నారు. భరోసా సెంటర్?కు తరలించి విచారించడంతో బాలిక ప్రెగ్నెంట్ అని తేలింది. నిందితుడిపై పోక్సో (ప్రోటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్‌సెస్) కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. అనంతరం బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ తరహా కేసులు గణనీయంగా పెరుగుతుండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. తెలిసీ తెలియని వయసులో ప్రేమ పేరుతో ఆడపిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారు. వీరిలో చాలా మందిని పోలీసులే గుర్తిస్తున్నారు. మరికొందరు వారంతటవారే ఇంటికి వచ్చేస్తున్నారు. మరికొంతమంది అయితే తిరిగి రావడానికి భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ వార్తల్లో చూస్తున్నాం. యువతులు తమకు సన్నిహితంగా మెలిగే వారితో ఆకర్షణకు లోనవడం.. ప్రేమ పేరుతో ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు.

# ఒక ప్రశ్నా పత్రానికి బదులు.. మరో పశ్నా పత్రం


## పదో తరగతి విద్యార్థులు షాక్..

## రెండుగంటల సమయం వృథా

## విచారణకు ఆదేశించిన కలెక్టర్

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

# బెట్టింగ్ యాప్ కేసు కొట్టేయండి: శ్యామల

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

బెట్టింగ్ యాప్‌ల కేసులో యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే.సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీ-వీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే.

# ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరపు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# ఆశలను చిదిమేసిన మృత్యువు

## తొలిరోజే ఉద్యోగానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

## మృతి చెందిన యువకుడు

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):

విధి ఆడే ఆటలో ఓటమి ఎప్పుడూ మనిషిదేనేమో. ఈ ఘటన గురించి చదివితే మీ గుండె తరుక్కుపోవడం ఖాయం. జాబ్ వచ్చింది.. ఇక తల్లీతండ్రులను మంచిగా చూసుకోవచ్చు అనుకున్న ఆ కుర్రాడు.. ఆఫీసుకు వెళ్లిన తొలి రోజే కనుమరుగు అయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నార్సింగ్‌లో తొలిరోజు ఉద్యోగం చేసి ఇంటికి వస్తుండగా యువ ఇంజనీర్ నవీన్ చారి మృతి చెందిన ఘటన అందర్నీ కలచివేస్తుంది. నార్సింగి కోకాపేట్ టీ గ్రీల్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వెహికల్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన అతడిని స్థానికులు నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో నవీన్ చారి చికిత్స పొందుతూ మరణించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. నవీన్ చారీ మెదక్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన అతడు జాబ్ ప్రయత్నంలో ఉన్నాడు. దీనిలో భాగంగానే హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీలో ఇటీవల జాబ్ కొట్టాడు. దీంతో ఎంతో హ్యాపీగా తొలిరోజు ఆఫీసుకి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా అనుకోని ప్రమాదంతో నవీన్ చారి మరణించాడు. దీంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపిస్తున్నారు. నవీన్ చారి మృతితో అతని స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

## మండల వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడి పిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏంళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.




# అలహాబాద్ హైకోర్టు తీర్పుపై మంత్రి అన్నపూర్ణాదేవి తీవ్ర మండిపాటు

## ఈ తీర్పుతో తప్పుడు సంకేతాలు వెలుతాయని అసహనం

న్యూఢిల్లీ, మార్చి21(సమయజ్యోతి): మహిళ రొమ్ము పట్టుకుని ఆమె పైజామా బొందు లాగి తెంచేయడం అత్యాచారం లేదా అత్యాచార యత్నం కాదంటూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ఇచ్చిన తీర్పును కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె ఇది తప్పుడు తీర్పని అన్నారు. ఇలాంటి తీర్పు సమాజానికి తప్పుడు సందేశాన్ని పంపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు గమనించాలని ఆమె కోరారు. కాగా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఇచ్చిన ఈ వివాదస్పద తీర్పుపై పలు పార్టీలకు చెందిన మహిళా ఎంపీలు, నాయకురాళ్లు స్పందించారు. ‘చాలా దురదృష్టకరం. తీర్పులో చేసిన వ్యాఖ్యల పట్ల నేను చాలా దిగ్భ్రాంతికి గురయ్యా. ఇది చాలా అవమానకరమైన దృష్టాంతం. ఆ వ్యక్తులు చేసిన చర్యను అత్యాచారానికి పాల్పడే చర్యగా ఎందుకు పరిగణించడం లేదు? ఈ తీర్పు వెనుక ఉన్న లాజిక్ నాకు అర్థం కావడం లేదు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది’ అని ఆప్ ఎంపీ, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ అన్నారు. మరోవైపు దేశంలో మహిళలను పూర్తిగా నిర్లక్ష్యం చేసే విధానం చాలా అసహ్యంగా ఉందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ జూన్ మాలియా విమ ర్శించారు. దీనిని మనం అధిగ మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ప్రముఖ మహిళా న్యాయవాది ఇందిరా జైసింగ్ కూడా ఈ తీర్పుపై స్పందించారు. సుప్రీంకోర్టు సుమోటోగా దీనిని స్వీకరించాలని ఎక్స్ పోస్ట్‌లో కోరారు.





# నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

## భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

కర్నూలు,మార్చి21(సమయజ్యోతి): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది.. ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు పవన్.. పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ ంచేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు..

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

## ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు -నాబాదర్డ్ ఛైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఉద్యోగాల భర్తీకి తక్షణ నోటిఫికేషన్లు

## ఓయూలో తెలంగాణ జెఏసి ఆందోళన

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ- సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు- తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

# 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

## బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు

## 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్

హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో పల్టీ

## 17మందికి గాయాలు..

## 5గురి పరిస్థితి విషమం

మహబూబాబాద్, మార్చి21(సమయజ్యోతి): కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాకొట్టడంతో 17మందికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.ం



# త్వరలో స్వదేశానికి మరి కొంతమంది అక్రమ వలసదారులు

న్యూఢిల్లీ, మార్చి21(సమయజ్యోతి): తాను గెలిస్తే అక్రమ వలసదారులను దేశం నుంచి సాగనంపుతానంటూ చేసిన శపథాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెరవేర్చుకుంటున్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న పలు దేశాలకు చెందిన వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వందలాది మంది భారతీయులను కూడా స్వదేశానికి తరలించారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 300 మందికిపైగా భారతీయుల్ని ట్రంప్ సర్కార్ ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తరలించింది. తాజాగా మరో 295 మంది భారతీయుల్ని వెనక్కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు అక్రమ వలసల అంశంపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చింది. ‘జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ మొత్తం 388 మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపింది’ అని రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

# జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

## క్షమాపణలు చెప్పాలని తేజస్వీ డిమాండ్

పాట్నా,మార్చి21(సమయజ్యోతి): బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ‘బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. ‘బీహారీ’గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి’ అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. ‘ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం’ అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.



# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

## అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది-ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం

### ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ

**న్యూఢిల్లీ,మార్చి21(సమయజ్యోతి):** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది.జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

# హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

## కర్ణాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ

### సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్

### 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్

**బెంగళూరు,మార్చి21(సమయజ్యోతి):** కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.

# సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

## అభివృద్ధి పను గురించి మాట్లామన్న హరీష్ రావు

### మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదు అని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు- తెలిపారు.

# తెలంగాణలో వడగళ్ల వానలు

## వాతావరణ కేంద్రం హెచ్చరిక

### పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్దయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

# వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం

## సిబిఐని ప్రతివాదిగా చేర్చాలని సునీత వినతి

### కేసు విచారణపై

### తెలంగాణ హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగుతోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్

## సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్ధం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# తిరుమల కొండలకు ఆనుకుని నిర్మాణాలు

## గత ప్రభుత్వ ఆదేశాలు రద్దు చేస్తూ ఆదేశాలు

**తిరుపతి,మార్చి21(సమయజ్యోతి):** తిరుమల కొండలకు ఆనుకుని ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. గతంలో ఇచ్చిన పలు అనుమతులను రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు. ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట

## అరెస్టుయొద్దంటూ పోలీసులకు ఆదేశాలు

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది.. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం విదితమే.దీనిపై హైకోర్టును ఆశ్రయించారు శ్యామల.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత.. శ్యామలను అరెస్టు చేయవద్దంటూ పోలీసులను ఆదేశించింది.. దీంతో, ఆమెకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు- అయ్యింది.. ఇదే సమయంలో.. విచారణకు సహకరించాలని యాంకర్ శ్యామలను ఆదేశించింది హైకోర్టు.. సోమవారం నుండి పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.. ఇక, నోటీ-సు ఇచ్చి విచారణ కొనసాగించవచ్చు అని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.. కాగా, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన విషయం విదితమే.. శ్యామలతో పాటు- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు పెట్టారు పోలీసులు.. ఇప్పటికే ఈ కేసులో యాంకర్ విష్ణుప్రియ, రీతూచౌదరిని గురువారం రోజు పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం విదితమే..

# తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

## మీరు..మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు

### మండలిలో కవితకు సీతకు ఘాటు సమాధానం

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పుల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఈ నెల 31లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్. ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి వెంటదివెంట అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీ కరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 31వ తేదీ లోపు క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, ,ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

**హైదరాబాద్,మార్చి21(సమయజ్యోతి):** బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

# గ్రాండ్ ఉయిక వారి ఇలవేల్పుల జాతర

**భద్రాద్రి కొత్తగూడెం:**

శతాబ్దాల చరిత్ర కలిగిన ఉయిక వారి ఇలవేల్పుల జాతర ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో సీజీ సోమలగూడెం, చింతగుప్ప గ్రామం, దుమ్ముగూడెం మండలం సమీపంలో జరుగనుంది. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ జాతర తూలి ముత్తి మరియు తూలి డోకిరి అమ్మవారికి అంకితమై ఉంది.

**భక్తుల సమూహంగా పాల్గొనాలి**

ఉయిక వారి ఇలవేల్పుల తలపతి ఉయిక చంద్రయ్య గారు ఉయిక వంశస్థులు అలాగే జిమ్మ, గుమ్మడి, జలకం, అక్కిపల్లి, గొంది వంశస్థుల భక్తులు అధిక సంఖ్యలో హాజరై తూలి ముత్తి, తూలి డోకిరి అమ్మవారి ఆశీస్సులను పొందాలని కోరారు. ఈ జాతర అత్యంత వైభవంగా జరగనుంది.

**ప్రాచీన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం**

వేల్పుల జాతర అనునది బండాని రాజుల వంశం మరియు గోత్ర సంప్రదాయాలకు చెందినది. ఈ జాతర కోయా తెగ భక్తులకు ప్రత్యేకమైనదిగా భావించబడుతోంది. వేల్పుల ఆరాధనతో పాటు బండాని రాజుల చరిత్ర కూడా ఈ ఉత్సవంలో ప్రతిఫలించనుంది.
ఆధ్యాత్మిక పండితుల అభిప్రాయం ప్రకారం, వేల్పుల దేవతలు జీవితం లో ధర్మం, సత్యం, నిష్కల్మషత మార్గంలో నడిపించే శక్తిగా పరిగణించబడతాయి. బండాని రాజుల వంశస్తులు అనేక ప్రాచీన గ్రంథాలను కలిగి ఉన్నారని, అందులో కర్మ, ధర్మ సంబంధిత రహస్య విద్యలు ఉన్నాయని చెబుతున్నారు.

**సంస్కృతి, సంప్రదాయ పరిరక్షణ**

నేటి ప్రపంచం వేల్పుల చరిత్ర మరియు సంస్కృతిని గుర్తించేందుకు ముందుకు వస్తున్నదని పండితులు పేర్కొంటున్నారు. మన సంప్రదాయాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పూర్వీకుల ఆచారాలను పాటించడం ద్వారా మన సంస్కృతి పరిరక్షించబడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

**ప్రతి ఒక్కరికి ఆహ్వానం**

ఉయిక వారి ఇలవేల్పుల తలపతి ఉయిక చంద్రయ్య గారు ఈ జాతరకు ఉయిక వంశస్థులు మరియు ఇతర భక్తులందరికీ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

**జాతరకు చేరుకునే మార్గం**

**భక్తులు ఈ వేడుకకు చేరుకునే మార్గం:**

1. భద్రాచలం ? దుమ్ముగూడెం మండలం ? చిన్న నల్లబెల్లి గ్రామం ? చింతగుప్ప
2. చింతగుప్ప నుండి ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సోమలగూడెం గ్రామం సమీపంలోని వేల్పుల ప్రాంగణానికి చేరుకోవచ్చు

ఇటీవల చిన్న నల్లబెల్లి గ్రామం, దుమ్ముగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జరిగిన జాతర ఏర్పాట్ల సమావేశంలో వేల్పుల తలపతులు లింగ వడ్డే, కరకటక వడ్డే, యండ మర్రి, ఉయిక వంశస్థులు తదితరులు పాల్గొన్నారు. విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగిన ఉయిక వారి ఇలవేల్పుల జాతర భక్తులకు భక్తి, సంప్రదాయాలు, సాంస్కృతిక ఐక్యతను అందించే గొప్ప వేడుకగా నిలవనుంది.



# 10వ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## సిబ్బందికి పరీక్షల సందర్భంగా సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణంలోని లిటిల్ స్టార్ హై స్కూల్ మరియు గవర్నమెంట్ గెజిటెడ్ నెంబర్ వన్ హై స్కూల్ లలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు.పరీక్షల సందర్భంగా పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని,దగ్గర లో ఉన్న జిరాక్స్ సెంటర్లు,ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు.



# నడ్డా ని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

నూతనంగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన అంజిరెడ్డి డిల్లి లో కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ తో కలిసి బీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రివర్యులు శ్రీ జేపి నడ్డా ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా జేపి నడ్డా ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులను అభినందించి పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిందిగా సూచించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో వారి సతీమణి గోదావరి ఎంపీ లు శ్రీమతి శ్రీ డీకే అరుణ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గొడం నగేష్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు వున్నారు



# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉర్దూ మీడియం స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి క్లాసులను పరిశీలించారు. విద్యార్థినుల విద్యావిషయక సామర్థ్యాన్ని పరీక్షించారు. జ్యోతిబాపూలే పాఠశాలలో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాల పరిమితి ముగిసిన వాటిని వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆశ్వాఖుల్లా, ముక్తార్ సింగ్, సృజన, స్థానిక అధికారులు ఉన్నారు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

స్థానిక విద్యానగర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల,ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని డీఈఓ ప్రణితను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని మౌళిక వసతుల ను పరిశీలించి, పరీక్షలు అయ్యేంతవరకు పకడ్బందీగా వ్యవహరించాలని,విద్యార్థులు సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తదితర వాటిని పరీక్షా కేంద్రాలకు తీసుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.





# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

## ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %ఖూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్‌లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్‌లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ప్యాన్స్ పార్క్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్‌టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్-పెయింటింగ్ జోన్‌లు, రెప్లికా డగౌట్‌లు, చీర్-ఓ-మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్‌తో ఈ ఫ్యాన్‌ప్యార్కులు సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టను ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి మూలకు ఐపీఎల్ థ్రిల్‌ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్‌లో మొదటి ఫ్యాన్ పార్క్‌లు రోహ్‌తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్‌టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్‌లో ఉంటే రెండోది వరంగల్‌లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్‌తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్‌ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు %ఖూా% ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని %ఖూా% ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... "%ఖూా% ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు %ఖూా% థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. %ఖూా% అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, %ఖూా% మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.

# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

## సందడి చేయనున్న బాలీవుడ్ స్టార్లు, సింగర్స్!

### శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్?లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్?గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్?ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్?ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్?కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్?లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్?లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్?లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్?లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్?గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.

# ఐఓసీ నూతన అధ్యక్షురాలిగా కిర్స్టీ కోవెంట్రీ

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నూతన అధ్యక్షురాలిగా కిర్స్టీ కోవెంట్రీ ఎన్నికయ్యారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ క్రిస్టీ కోవెంట్రీ రికార్డు సృష్టించారు. ఇది కాకుండా, క్రిస్టీ కోవెంట్రీ జింబాబ్వే క్రీడా మంత్రిగా పని చేశారు. ఇప్పుడు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు క్రిస్టీ కోవెంట్రీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) అధ్యక్షుడు జై షా అభినందించారు. ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో... 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్‌ను చేర్చడానికి తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. దీని కోసం, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కొత్తగా ఎన్నికైన అధ్యక్షురాలు క్రిస్టీ కోవెంట్రీతో కలిసి పని చేయడానికి ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. గత 12 సంవత్సరాలుగా అధ్యక్షుడిగా సేవలు అందించిన థామస్ బాచ్ సాధించిన విజయాలను ప్రశంసించారు జైషా. జూన్ 23 తర్వాత అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ముగియనుందని తర్వాత ఆయన జీవితకాల గౌరవ అధ్యక్షుడిగా ఉండటం చాలా మంచి పరిణామం అని అన్నారు. తాను ఆయనతో గడిపిన సమయాన్ని ఆస్వాదించానని ఎక్స్‌లో తెలియజేశారు.



# గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం

## టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్

టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎంపిక చేయలేదన్న సంగతి తెలిసిందే. అందుకు గల కారణాన్ని కూడా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పాత బంతితో సిరాజ్ ఎక్కువ ప్రభావం చూపలేకపోతున్నాడని రోహిత్ అన్నాడు. తాజాగా ఐపీఎల్ 2025 ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ విషయంపై సిరాజ్ కాస్త ఘాటుగానే స్పందించాడు."నేను గతంలో పాత బంతితో అత్యధిక వికెట్లు తీశాను. ప్రపంచంలోని టాప్ 10 ఫాస్టెస్ట్ బౌలర్స్‌లో ఒకడిని. నా ఎకానమి రేట్ కూడా లోగా ఉంది. నా గణాంకాలే నా ప్రదర్శన ఎలా ఉందో చెబుతాయి. నేను కొత్త బంతితో, పాత బంతితో.. రెండితోనూ బాగా రాణించాను. ప్రస్తుతం నాకు దొరికిన సమయంలో ఫిట్‌నెస్‌తో పాటు బౌలింగ్‌పై పూర్తి దృష్టి సారించాను. కొత్త బాల్ తో పాటు పాత బంతితోనూ ప్రాక్టీసింగ్ చేస్తున్నాను. అలానే నెమ్మది బంతులు, యార్కర్స్‌పై కూడా దృష్టి సారించాను. ఐపీఎల్ లో బాగా రాణించి, గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం." అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం సిరాజ్ అన్న మాటలు చర్చనీయాంశంగా మారాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను ఎంపిక చేయకపోవడంపై వచ్చిన ఫ్రస్టేషన్‌ను.. అతడు ఐపీఎల్‌లో ఏ విధంగా చూపించి రాణిస్తాడో అని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ఐపీఎల్ 2005 సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో సిరాజ్‌ను ఆర్సీబీ విడిచిపెట్టింది. దీంతో గుజరాత్ టైటాన్స్ సిరాజ్ ను 12.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ జట్టులో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన రెండో ఆటగాడు సిరాజే కావడం విశేషం.



# గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్

టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎంపిక చేయలేదన్న సంగతి తెలిసిందే. అందుకు గల కారణాన్ని కూడా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పాత బంతితో సిరాజ్ ఎక్కువ ప్రభావం చూపలేకపోతున్నాడని రోహిత్ అన్నాడు. తాజాగా ఐపీఎల్ 2025 ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ విషయంపై సిరాజ్ కాస్త ఘాటుగానే స్పందించాడు."నేను గతంలో పాత బంతితో అత్యధిక వికెట్లు తీశాను. ప్రపంచంలోని టాప్ 10 ఫాస్టెస్ట్ బౌలర్స్‌లో ఒకడిని. నా ఎకానమి రేట్ కూడా లోగా ఉంది. నా గణాంకాలే నా ప్రదర్శన ఎలా ఉందో చెబుతాయి. నేను కొత్త బంతితో, పాత బంతితో.. రెండితోనూ బాగా రాణించాను. ప్రస్తుతం నాకు దొరికిన సమయంలో ఫిట్‌నెస్‌తో పాటు బౌలింగ్‌పై పూర్తి దృష్టి సారించాను. కొత్త బాల్ తో పాటు పాత బంతితోనూ ప్రాక్టీసింగ్ చేస్తున్నాను. అలానే నెమ్మది బంతులు, యార్కర్స్‌పై కూడా దృష్టి సారించాను. ఐపీఎల్ లో బాగా రాణించి, గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం." అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం సిరాజ్ అన్న మాటలు చర్చనీయాంశంగా మారాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను ఎంపిక చేయకపోవడంపై వచ్చిన ఫ్రస్టేషన్‌ను.. అతడు ఐపీఎల్‌లో ఏ విధంగా చూపించి రాణిస్తాడో అని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ఐపీఎల్ 2005 సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో సిరాజ్‌ను ఆర్సీబీ విడిచిపెట్టింది. దీంతో గుజరాత్ టైటాన్స్ సిరాజ్ ను 12.25 కోట్లకు కొనుగోలు చేసింది.




# మరో కొత్త అవతార మెత్తనున్న కేన్ మామ

## కామెంటేటర్ గా సందడి చేసే అవకాశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అనగానే వార్నర్ తో పాటు టక్కున గుర్తొచ్చే పేరు కేన్ విలియమ్సన్. అయితే విలియమ్సన్.. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగు క్రికెట్ అభిమానులంతా నిరాశ వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు అతడు అన్ సోల్డ్‌గా మిగిలిపోయినప్పటికీ.. 18వ సీజన్ లో సందడి చేసేందుకు సిద్ధం కానున్నాడు.అయితే ఈ సారి ఆటగాడిగా కాకుండా, కేన్ మామ మరో కొత్త అవతారమెత్తనున్నాడు. కామెంటేటర్ గా క్రికెట్ అభిమానులకు కనిపించనున్నాడు. ఈ విషయాన్ని బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ అనౌన్స్ చేసింది. తాజాగా స్టార్ స్టడెడ్ కామెంటేటరీ ప్యానెల్ ను ప్రకటించింది స్టార్ స్పోర్ట్స్. ఇందులో కేన్ విలియమ్సన్ పేరు కూడా ఉండటం విశేషం. కాగా, కేన్ విలియమ్సన్.. రెండు సార్లు ఐపీఎల్ విన్నింగ్ టీమ్ లో భాగస్వామిగా ఉన్నాడు. 2016లో డేవిడ్ వార్నర్ నాయకత్వంలో గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఉండగా.. 2022లో ట్రోఫీని ముద్దాడిన గుజరాట్ టైటాన్స్ టీమ్ లో ఉన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, అనిల్ కుంబ్లే, సురేశ్ రైనా, కేన్ విలియమ్సన్, ఏబీ డివిలియర్స్, ఆరోన్ ఫించ్, రాబిన్ ఉతప్ప, అంబటి రాయుడు, మహ్మద్ కైఫ్, పీయూష్ చావ్లా, సునీల్ గావస్కర్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, ఆకాశ్ చోప్రా, సంజయ్ మంజ్రేకర్ చోప్రా, మైఖేల్ క్లార్కే, మ్యాథ్యూ హేడెన్, మార్క్ బౌచర్, ఆర్పీ సింగ్, షేన్ వాట్సన్, సంజయ్ బంగర్, వరుణ్ ఆరోన్, ప్రజ్ఞాన్ ఓజా, అజయ్ జడేజా..



# మత్తేక్కిస్తున్న వామికా గబ్బి



సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది.

తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.

# అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయ ది ఒకటే అందం



టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపొగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.



# టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కల చూపించిన కీర్తిసురేష్


టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సీటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

**స్టార్ హీరో నాకన్నా చిన్నపిల్లాడిలా కనిపిస్తాడు : జాన్వీకపూర్**



బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఈ బ్యూటీ దేవర సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ మెప్పించి మంచి మార్కులు కొట్టేసింది జాన్వీ. ఇక ఇప్పుడు ఈ అమ్మడు దేవర 2లో నటిస్తుంది. అలాగే రామ్ చరణ్ తోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆయన వయసు రోజు రోజుకు తగ్గుతుంది అని చెప్పుకొచ్చింది. ఇంతకూ ఆ స్టార్ హీరో ఎవరో తెలుసా.? మీరు గెస్ చేసే ఉంటారు ఆయన ఎవరో కాదు సూపర్ స్టార్ మహేష్ బాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మహేష్ గురుంచి జాన్వీ మాట్లాడింది. మహేష్ బాబు గురించి మాట్లాడుతూ.. ఆయనకు వయసు అవ్వదు. ఆయనకు రోజు రోజుకు వయసు తగ్గిపోతుంది. ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. కొన్నిసార్లు నా కన్నా చిన్నవాడిగా కనిపిస్తారు అని తెలిపింది జాన్వీ. ఈ కామెంట్స్ ను మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే ఒడిశాలో షూటింగ్ పూర్తి చేశారు టీమ్. అలాగే జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.

# సమంతకు ఓటీటీ అవార్డు



టాలీవుడ్ స్టార్ నటి సమంతకు ఓటీటీ ఉత్తమ నటి అవార్డు దక్కింది. సామ్ నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ' లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతను ఈ పురస్కారంతో సత్కరించింది. దీన్ని గెలుచుకోవడంపై సామ్ సంతోషం వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్ వల్లే తాను ఈ సిరీస్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగినట్లు చెప్పుకొచ్చింది. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపింది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు సామ్ చెప్పుకొచ్చింది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685